epaper.eenadu.net

# డిగ్రీ ప్రవేశాలకు విస్తృత ప్రచారం

**న్యూస్‌టుడే, పెద్దపల్లి**

ప్రైవేటు కళాశాలల నుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకునేందుకు ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు విస్తృత ప్రచారం చేపడుతున్నారు. పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం నెల రోజులుగా ప్రచారం చేస్తున్న అధ్యాపక బృందం సోమవారం మరోసారి విద్యార్థుల చెంతకు వెళ్లారు. మరో రెండు రోజుల్లో ఇంటర్మీడియేట్ పరీక్షలు ముగిసిపోతుండగా పరీక్ష కేంద్రాలకు వెళ్లి కళాశాల అధ్యాపకులు విద్యార్థులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. నియోజకవర్గంలోని పెద్దపల్లి, సుల్తానాబాద్, ఓదెల, కాల్వశ్రీరాంపూర్‌లలోని 5 జూనియర్ కళాశాలకు వెళ్లి విద్యార్థులకు తమ కళాశాలలో లభిస్తున్న వసతులు, బోధన సామర్థ్యం, ఉపాధి అవకాశాలకు అందిస్తున్న ప్రోత్సాహకాలపై అవగాహన కల్పించారు.



విద్యార్థులకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాధాన్యాన్ని వివరిస్తున్న అధ్యాపకుడు



పరీక్ష హాలు నుంచి బయటకు వచ్చిన విద్యార్థులకు కరపత్రాలు అందజేస్తున్న అధ్యాపకులు

### 420 సీట్లు.. ఆధునిక వసతులు

పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీలో 3, బీకాం, బీఏలో రెండేసి బ్రాంచీలున్నాయి. ఒక్కో బ్రాంచీలో 60 సీట్ల చొప్పున 420 సీట్లున్నాయి. ఆధునిక కంప్యూటర్ ల్యాబ్, డిజిటల్ గ్రంథాలయం, స్మార్ట్ తరగతి గదులతో పాటు విశాలమైన క్రీడా మైదానముంది. క్రీడ పరికరాలు, జిమ్ సైతం అందుబాటులో ఉన్నాయి. ఆసక్తి కలిగిన విద్యార్థుల కోసం ఎన్‌సీసీ యూనిట్, జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) యూనిట్లున్నాయి. కళాశాలలో అందుబాటులోని వసతులను విద్యార్థులకు వివరించడంతో పాటు కళాశాల ప్రాధాన్యాన్ని వివరించి, విద్యార్థులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. రెండేళ్లుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు భారీగా తగ్గిపోవడంతో ఈ ఏడాది విద్యా సంవత్సరం ముగియక ముందే ప్రచారం చేపడుతున్నారు. మరి వీరి ప్రచారం ఏ మేరకు ఫలిస్తుందో మరో మూడు నెలల వరకు వేచి చూడాల్సిందే.

3న చలో దిల్లీ

ఉపకరణాల కోసం వైద్య శిబిరం

Date : 28/03/2023 EditionName : TELANGANA( PEDDAPALLE ) PageNo : 03

# ఉన్నత విద్యకు వేదిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల

**మన తెలంగాణ/ పెద్దపల్లి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అందిస్తున్న విద్య, అక్కడి వనరులపై ఉపన్యాసక సిబ్బంది, సీనియర్ విద్యార్థులు జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. సోమవారం జిల్లాలోని జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, డిజిటల్ లైబ్రరీ, స్మార్ట్ క్లాస్ రూమ్‌లు, అధునాతమైన కంప్యూటర్ ల్యాబ్‌లు, విశాలమైన క్రీడా మైదానం,



జిమ్, దోస్త్ సెంటర్‌లపై అవగాహన కల్పించారు. ప్రత్యేక హాస్టల్ సదుపాయం తదితర విషయాలను ప్రిన్సిపాల్ లక్ష్మి నర్సయ్య తెలిపారు. సుదీర్ఘ అనుభవం గల బోధనా సిబ్బంది తమ ప్రత్యేకతని తెలిపారు. దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాస్, సంజీవ్, రవీందర్ రావు, మనోజ్ రామకృష్ణ, అర్జున్, తిరుపతి, శ్రీనివాస్, అంజయ్య, రామకృష్ణ, కిరణ్మయి, సునీత, రజిత, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.


ABVP












GPS Map Camera
Peddakalvala, Telangana, India
H9F6+8V7, SH1, Peddakalvala, Telangana 505174, India
Lat 18.57299°
Long 79.362528°
27/03/23 12:06 PM GMT +05:30
Google






## ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చేరండి



**కరపత్రాలు అందిస్తున్న అధ్యాపకులు, సీనియర్ విద్యార్థులు**

**పెద్దపల్లిరూరల్:** ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో అన్ని వసతులు ఉన్నాయని, అందులో చేరాలని కళాశాల అధ్యాపక బృందం, సీనియర్ విద్యార్థులు ఇంటర్ కాలేజీల్లో కరపత్రాలతో ప్రచారం చేస్తూ విద్యార్థులను ఆహ్వానిస్తున్నారు. జిల్లాకేంద్రంతోపాటు ఓదెల, శ్రీరాంపూర్, సుల్తానాబాద్‌లోని జూనియర్ కాలేజీలకు వెళ్లి కరపత్రాలను అందించారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ అందుబాటులో ఉందని, డిజిటల్ లైబ్రరీ, స్మార్ట్‌క్లాస్‌రూం, అధునాతన కంప్యూటర్ ల్యాబ్, విశాలమైన క్రీడామైదానం ఉందని పేర్కొన్నారు. అధునాతనమైన జిమ్ కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సుదీర్ఘ అనుభవం ఉన్న అధ్యాపకులతో బోధన సాగుతోందని, విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య కోరారు. కాలేజీ అధ్యాపకులు శ్రీనివాస్, సంజీవ్, రవీందర్‌రావు, మనోజ్, రామకృష్ణ, అర్జున్, తిరుపతి, అంజయ్య, కిరణ్మయి, సునిత, రజిత తదితరులున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

పెద్దపల్లి రూరల్, మార్చి 27: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం తీసుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య కోరారు. పెద్దపల్లితో పాటు కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్, ఓదెల పరిసర ప్రాంతాల్లోని జూనియర్ కళాశాలలను సోమవారం ఆయన అధ్యాపకులతో కలిసి సందర్శించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సౌకర్యాలపై బ్రోచర్లు అందజేసి అవగాహన కల్పించారు. ఇక్కడ శ్రీనివాస్, కెప్టెన్ రేగళ్ల సంజీవ్, రవీందర్‌రావు, మనోజ్, రామకృష్ణ, అర్జున్, తిరుపతి, శ్రీనివాస్, అంజయ్య, రామకృష్ణ, కిరణ్మయి, సునీత, రజిత ఉన్నారు.

నమస్తే తెలంగాణ
E-PAPER

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

పెద్దపల్లి రూరల్, మార్చి 27: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం తీసుకోవాలని పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనర్సయ్య కోరారు. పెద్దపల్లితో పాటు కాల్వశ్రీరాంపూర్, సుల్తానాబాద్, ఓదెల పరిసర ప్రాంతాల్లోని జూనియర్ కళాశాలలను సోమవారం ఆయన అధ్యాపకులతో కలిసి సందర్శించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సౌకర్యాలపై బ్రోచర్లు అందజేసి అవగాహన కల్పించారు. ఇక్కడ శ్రీనివాస్, కెప్టెన్ రేగళ్ల సంజీవ్, రవీందర్‌రావు, మనోజ్, రామకృష్ణ, అర్జున్, తిరుపతి, శ్రీనివాస్, అంజయ్య, రామకృష్ణ, కిరణ్మయి, సునీత, రజిత ఉన్నారు.